# సీ.బీ.ఎస్.ఇ 10వ తరగతి ఫలితాల్లో ఆర్.ఎస్.ఆర్ జిల్లా స్థాయిలో ప్రభంజనం

## అభినందించిన కరస్పాండెంట్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి



**కావలి, ఎప్రిల్ 20, వుదయం ప్రతినిధి:** కావలి రూరల్ మండలం గౌరవం సమీపంలోని ఆర్.ఎస్.సార్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 2025 26 సి.బి.ఎస్.ఇ 10వ తరగతి ఫలితాల్లో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి జిల్లా స్థాయిలో ప్రభంజనం సృష్టించారు. ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ఇటీవల విడుదలైన సీ.బీ.ఎస్.ఇ ఫలితాల నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం సోమవారం విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్.యస్.ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, చీఫ్ గెస్ట్ గా కమిటీ సభ్యులు, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ మనోహర్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ వెలగపూడి చంద్రజ్యోతి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూడా ఈ విజయోత్సవ వేడుకలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆర్.ఎస్.సార్ విద్యాసంస్థల ఛైర్మన్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,"ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా మా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వ కారణం అని, విద్య అనేది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని, ఆ పునాదిని బలంగా నిర్మించడం మా బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ విద్య సంవత్సరం సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎ సమన్విత 486/500, పి సాయి చరణ్ 483/500, జి నాగ హాసిని, రుద్రాణి లకు 480/500 ఇలా ఉత్తమ ఫలితాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి బహుమతులతో సత్కరించారు. ఇక పోతే ఈ విద్యాసంవత్సరం వచ్చిన ఫలితాలు ఒక ప్రత్యేకతను నిలిపిందని, పాఠశాలలో మొత్తం 87 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 87 మంది కూడ నూరు శాతం ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించడం విశేషం అన్నారు. అంతే కాకుండా 87 మంది విద్యార్థుల్లో 81 మంది డిస్టింక్షన్ సాధించడం ద్వారా ఆర్.యస్.ఆర్ ఇంటర్నేష నల్ స్కూల్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్నికైవసం చేసుకుని అరుదైన రికార్డు సృష్టించింది అన్నారు. ఆర్.యస్.ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ కేవలం ఫలితాల్లోనే కాకుండా, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న విద్యాసంస్థగా మరోసారి నిరూపించుకుంది అని, ఆధునిక బోధన పద్ధతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం ఈ విజయాలకు ప్రధాన కారణమని నిర్వాహకులు తెలిపారు. కావలి ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత ఎత్తుకు తీసుకెళ్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న ప్రముఖ విద్యా సంస్థగా ఆర్.యస్.ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంటూ ప్రభంజనం సృష్టించింది అన్నారు.

# అభివృద్ధి అంటే ఏంటో దేశానికీ చూపిన నాయకుడు చంద్రబాబు

**విజయవాడ ఏప్రిల్ 20 వుదయం ప్రతినిధి:** అభివృద్ధి అంటే ఏమిటో దేశానికి చూపించిన దిక్సూచి విజనరీ గల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. సోమవారం నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా 20వ డివిజన్ లో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలలో గద్దె క్రాంతి కుమార్ పాల్గొన్నారు. మూడు కుటుంబాల వారికీ రూ.50 వేలు విలువ చేసే రెండు తోపుడు బళ్ళు, ఒక రిక్షా బండిని గద్దె క్రాంతి కుమారు తన సొంత నిధులతో కొనుగోలు చేసి ఉచితంగా అందజేసారు. తొలుత కేకు కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుయజేశారు. అలాగే డివిజన్ నాయకులు గళ్ళ



శ్రీను అందించిన నిత్యవర సరుకులను 15 మందికి అందజేసారు. అనంతరం కృష్ణలంక అన్న క్యాంటీన్ సందర్శించి ఆహార పదార్థాలు స్వయంగా వడ్డించారు. అనంతరం పొట్టి శ్రీరాములు స్కూల్ లో 9వ తరగతి విద్యార్థులకు యార్లగడ్డ భార్గవ్ అందించిన పుస్తకాలు పంపిణి చేసారు.

ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ముందుండే ప్రణాళికా కర్తగా, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించిన అభివృద్ధి దూతగా ఆయన అభివర్ణించారు. తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసిన కష్టకాలంలో కూడా కుంగని అచంచల నాయకుడు చంద్రబాబు అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా ధైర్యంగా నిలబడే సంకల్పబలం, రాజకీయాల్లో నిబద్ధత, క్రమశిక్షణకు ఆయన ప్రతీకగా నిలిచారని అభిప్రాయపడ్డారు. పరిపాలనలో సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తూ డిజిటల్ గవర్నెన్స్‌కు పునాది వేసిన ఆధునిక శిల్పిగా అభివర్ణించారు. రాష్ట్రాన్ని గ్లోబల్ మ్యాప్‌పై నిలిపిన అభివృద్ధి నాయకుడిగా ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో డివిజన్ అధ్యక్షులు గల్లా శ్రీను, కొడాలి సాయి బాబు, పునుమోలు లక్ష్మి, మైలమూరి పీరుబాబు, బండారు కుమారి, పోదూరు పవన్, యార్లగడ్డ భార్గవ్, బాధర్ల నాని, బుజ్జమ్మ, వెన్నా శంకర్, గోగుల యేసు, గల్లా సుబ్బారావు, సాతా ఖాళి, పోలకొండ రామమోహన్, బద్దిరెడ్డి గోవింద్, ఎస్.సుభాని, మహేష్, రాజేష్, సత్యనారయణ, రాధా తదితరులు ఉన్నారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోండి

**యర్రావారిపాలెం , ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):** మండలంలోని నెరబైలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం రెండో విడత హెచ్పీవీ వ్యాక్సిన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా సుమంత్ మాట్లాడుతూ 14 ఏళ్ల నుండి 15 ఏళ్ల వయసు ఉన్న 10 బాలికలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో హెచ్పీవీ వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. హెచ్పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ నుండి ముందు జాగ్రత్తగా కాపాడుకోవడానికి ఈ వ్యాక్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుందని మహిళల గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న హెచ్ పి వి వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన బాలికలు తమ ఆధార్ కార్డు, ఫోటో కాపీని సమర్పించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా వేసుకోవాలని సూచించారు.



# ఘనంగా డి.బి.ఎస్ విద్యాసంస్థల అధినేత శ్రీనివాసనాయుడు విగ్రహావిష్కరణ

## పాల్గొన్న ఆయా రంగాల ప్రముఖులు

## ప్రథమ వర్ధంతి సభలో ఆయన ఆశయాలు కొనసాగించాలన్న వైనం



**కావలి, ఎప్రిల్ 20, వుదయం ప్రతినిధి:** క్రింది స్థాయి నుంచి, చిరు వ్యాపారిగా, రైతు బిడ్డగా శ్రమిస్తూ అంచలంచలుగా ఎదుగుతూ, రాజకీయ రంగంలో తనకంటూ ఓ స్థానాన్ని నిలుపుకొని, విద్యారంగంలో సేవలు అందించిన దివంగత నేత దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు ప్రథమ వర్ధంతి సభలో ఆయన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. కావలి రూరల్ మండలము, సర్వాయపాలెం గ్రామంలో మాజీ మంత్రివర్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, వైస్సార్సీపీ శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి చేతులమీదగా దామిశెట్టి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్, డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ దామిశెట్టి శ్రీనివాసనాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా వేలాది మంది ప్రజల మధ్య ఆయన విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పార్టీలకతీతముగా, కుల, మత, వర్గ, ప్రాంతాలకు అతీతముగా రాష్ట్రములోని అన్నీ రంగాల వ్యాపార ప్రముఖులు, విద్యావేత్తలు, వైద్యులు, రాజకీయ నాయకులు, సంఘసంస్కర్తలు, మేధావులు, దామిశెట్టి బంధు మిత్రులు, దామిశెట్టి అభిమానులు, ఇంజనీరింగ్ కాలేజి పూర్వ విద్యార్థులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది, రెడ్ క్రాస్, ఐ.ఎం.ఏ, జన విజ్ఞాన వేదిక, వివిధ ఉపాధ్యాయ సంఘముల నాయకులు, బీస్, కాట్వ, రిటైర్డ్ అండ్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, జిల్లాలోని వర్తక, వాణిజ్య సంఘ నాయకులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు, ప్రజలు స్వచ్ఛందముగా తరలివచ్చి దామిశెట్టి శ్రీనివాసనాయుడు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, చీరాల మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్, ఆంధ్ర ప్రదేశ్ తెలుగు మరియు సంస్కృతము అకాడమీ చైర్మన్ ఆర్.డి.విల్సన్, మాజీ నెల్లూరు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వీరి చలపతి, మాజీ కావలి పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, బి.జె.పి రాష్ట్ర కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అలహరి సుధాకర్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య మరియు వివిధ రాజకీయ పార్టీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన, విచ్చేసిన నాయకులకు వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దామిశెట్టి సుధీర్ నాయుడు, డి బి యస్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ సురేష్ బాబు లు కృతజ్ఞతలు తెలిపారు.

### ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు.

యర్రావారిపాలెం, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): రాష్ట్రముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు మండల కేంద్రంలో మండల టిడిపి అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాథ అద్వర్యం లో ఘనంగా నిర్వహించారు.

ముఖ్యమంత్రి 76వ పుట్టినరోజు సంధర్భంగా టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులుతో కలసి కేక్ కట్ చేసి పంచి పెట్టి జన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు.

ఈసందర్భంగావారు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి

చంద్రబాబు దూరదృష్టి, ప్రజల సంక్షేమం కోసం ఆయన పడే తపన అభినందనీయమని, ఆయన ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని, రాష్ట్ర అభివృద్ధికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సిరివేలు రఘు, రాష్ట్ర రజక సంఘం.

డైరెక్టర్ మధుసూదన్, తలకోన చైర్మన్ సోమనాధ రెడ్డి, మహేష్ నాయుడు,మండల టిడిపి నాయకులు బొమ్మన జగదీష్ , తలకోన ట్రస్ట్ మెంబర్ సిరివేలు రమేష్, నెరబైలు టీడీపీ నాయకులు దేశిరెడ్డి గోపి, దేశిరెడ్డి శేషు, మహిళా నాయకురాలు శ్రీదేవి, సీనియర్ నాయకులు విశ్వనాథరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దగదర్తిలో వైభవంగా చంద్రన్న జన్మదిన వేడుకలు



**కావలి(దగదర్తి), ఎప్రిల్ 20, వుదయం ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు దగదర్తి మండల టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి రవీంద్రనాయుడు ఆదేశానుసారం దగదర్తి మండల యువ నాయకులు మాలేపాటి లోకేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా మాలేపాటి స్వగృహం నుండి భారీగా బాణాసంచా పేల్చి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ర్యాలీగా బయలుదేరారు. వేలిపోడు రోడ్డు సెంటర్లోని ఎన్టీఆర్ సుజల స్రవంతి మంచినీటి ప్రాంగణం వరకు చేరుకొని జై చంద్రబాబు, జై తెలుగుదేశం అనే నినాదాలతో హోరెత్తించారు.అత్యధిక సంఖ్యలో పాల్గొన్న మహిళల సమక్షంలో మాలేపాటి లోకేష్ భారీ కేకును కట్ చేసి పెద్దఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాలేపాటి లోకేష్ మాట్లాడుతూ తెలుగువారి మేథస్సును ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి 76వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం ఇదేరోజు ఇదే ప్రాంగణంలో మా నాన్న మాలేపాటి సుబ్బానాయుడు, మా పెద్దనాన్న మాలేపాటి రవీంద్ర నాయుడు, మా పెద్ద అన్నయ్య మాలేపాటి భాను గార్ల సమక్షంలో నారా చంద్రబాబు నాయుడు గారి 75వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించామని, ఈరోజు మా నాన్న, మా అన్నలేని లోటు దగదర్తి మండలంలో స్పష్టంగా కనిపిస్తుందని, కానీ మా దైవం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరుపుకోవడం మా బాధ్యత అంటూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన నాయకుడు చంద్రబాబు

## - ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు
## - వేడుకల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి
## - సంపూర్ణ ఆయురారోగ్యాలతో చంద్రబాబు ఉండాలని పూజలు

**కావలి, ఎప్రిల్ 20, వుదయం ప్రతినిధి:** తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని కావలి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కావలి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, వార్డుల్లోని ప్రతి గుడి, మసీదు, చర్చిల నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ప్రార్ధనలు నిర్వహించారు. కావలి పాతూరు శివాలయంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. వేసవి దృష్ట్యా కావలి పట్టణంలోని రైతు బజార్ వద్ద కావలి డిఎస్పీ వివి రమణ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే చలివేంద్రం ప్రారంభించారు. అందరికీ ఎమ్మెల్యే చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అన్న క్యాంటిన్ వద్ద పేదలకు ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడుసతీమణి భువనేశ్వరి అన్న క్యాంటిన్ లో ఒక్క రోజు మూడు పూటల ఉచితంగా ఆహారం అందించడం కోసం రూ. 76 లక్షలు అందజేయడం జరిగిందని ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటా పండగ వాతావరణం నెలకొన్నదని తెలిపారు.



నవ్యాంధ్ర సృష్టికర్తగా పేరుగాంచిన చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మహానేత అని ఎమ్మెల్యే కొనియాడారు. జన్మదినాన్ని పురస్కరించుకుని కావలి నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించడం జరిగిందని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రానికి మరిన్ని సంవత్సరాలు సేవ చేయాలని ప్రజలు ప్రార్ధనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుద్రకోట గ్రామానికి 50 లక్షలు ప్రకటించిన ఎంపీ బి.యం.ఆర్

## - బ్రహ్మంగారి గుడి వద్ద గోశాలను ప్రారంభించిన వైనం
## - అభివృద్ధికి అందరం కలిసికట్టుగా ముందుండాలి

**కావలి, ఎప్రిల్ 20, వుదయం ప్రతినిధి:** దేశం అభివృద్ధి చెందుతూ ఉన్న తరుణంలో, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరము సహకరించి చేయూతనందించాలని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పేర్కొన్నారు. సోమవారం కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నూతన ఆలయ నిర్మాణం సందర్భంగా గోశాలను రాజ్యసభ సభ్యులు వేద మస్తాన్ రావు ప్రారంభించారు. అనంతరం గుడి పరిసరాలను అభివృద్ధి చెందుతున్న విధానాన్ని పరిశీలించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అలాగే రాష్ట్ర రాజధాని నిర్మాణంలో అలుపెరగని పోరాటంతో నవ్యాంధ్ర రాజధానికి శ్రీకారం చుట్టిన మహానుభావుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అభివృద్ధి వేరు రాజకీయాలు వేరుగా గమనిస్తూ ముందుకు సాగాలన్నారు రాజధాని అభివృద్ధి కార్యక్రమాలను ఏ ఒక్కరు కూడా ఆపలేరని దానికి ఒక చట్టం అనేది స్థిరత్వం కలిగి ఉంటుందన్న ఈ సందర్భంగా కావాలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కావలి కనకపట్నం కాబోతుందని ఇతవు పలికారు రుద్రకోట గ్రామంలో ఎంపీ నిధులతో 50 లక్షల రూపాయలు కేటాయిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాల వయసు కలిగి 76వ జన్మదినం చేసుకుంటున్న సందర్భంగా కూడా, ఇప్పటికీ అలుపెరగని పోరాటం చేస్తూ తమకు ఆదర్శప్రాయుడిగా నిలిచారని, ఆయన జన్మదినం సందర్భంగా తన ఎంపీ నిధుల నుండి రుద్రకోట గ్రామానికి 50 లక్షల రూపాయలు కేటాయించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ విషయమై పంచాయతీ ఆధ్వర్యంలో తీర్మానం చేసుకొని కళ్యాణ మండపం ఏర్పాటు చేసుకొనవలెనని భరోసా కల్పించారు ఈ డొనేట్ చేసే అంశంపై కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి తో కూడా చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక బ్రహ్మంగారి గుడి నిర్మాణ దాత, యువకుడు రాజా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయం అద్భుతంగా నిర్మాణం జరుగుతుందని, వారిని అభినందించారు. ఈ సందర్భంగా బిఎంఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనను పలకరించి, సాలువాలతో సత్కరించి వారి పాత పరిచయాలను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భీమా రంగారావు ఆలయ కమిటీ పెద్దలు స్థానిక ప్రజలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బిఎంఆర్ 50 లక్షల రూపాయలు రుద్రకోట గ్రామానికి కేటాయించిన వెంటనే స్థానికులు సంతోషంతో డిఎంఆర్ కు జేజేలు పలుకుతూ కొని ఆడారు.





# ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు

**విఆర్ పురం ఎప్రిల్ 20, వుదయం ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నవ్యాంధ్ర ప్రధాన అమరావతి దార్శనికుడు నారా చంద్రబాబు నాయుడు జన్మ దినోత్సవ వేడుకలను విఆర్ పురం మండల టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రం రేఖపల్లి లో గల ఆ పార్టీ కార్యాలయంలో శ్రేణులు బర్తడే కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు ఈ సందర్భంగా జెడ్పీటిసి వాళ్ళ రంగారెడ్డి మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాత అమరావతి దర్శనీకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని అనేక సంక్షేమ పథకాలను నిర్విరామంగా ప్రజలకు అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా అడుగులు వేసేందుకు విజన్ 2040 ఆశయంతో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు విశేష కృషి చేస్తున్నారని అన్నారు కూటమి ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని పథకాలతో ప్రజల మన్ననలు పొందాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర మంత్రివర్గం ఆంధ్రప్రదేశ్ను అగ్రహాన్నిగా నిలపాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి ముత్యాల రామారావు మండల ప్రధాన కార్యదర్శి కాయం రామారావు రంపచోడవరం వాణిజ్య విభాగ నియోజకవర్గ అధ్యక్షులు



బీరక ప్రకాష్‌రావు జీడి గొప్ప ఎంపీటీసీ వాళ్ళ వెంకటేశ్వర రెడ్డికూటమి బిజెపి జనసేన నాయకులు మూలకాల సాయి కృష్ణ ముత్యాల రాంబాబు బింగి విష్ణు సవలం రాజేంద్ర ప్రసాద్ కోట్ల శ్రీనివాస్ కుందూరి పావని ముత్యాల జల బాబు కారం శిరమయ్య హైపతి వీర్ల శ్రీనివాసరావు కార్యకర్తలు కోటమి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు




# ఏటిసి, ఐటిఐలకు స్థల పరిశీలనలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చండూరు, ఏప్రిల్ 20 (వుదయం):** మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కీలకంగా భావిస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి), ఐటిఐ కళాశాలల నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియలు వేగవంతం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో ప్రతిపాదిత స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏటిసి మరియు ఐటిఐలను ఒకే క్యాంపస్‌లో ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇందుకోసం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని తక్షణమే కేటాయించాలని ఆర్డీవో, ఎమ్మార్వోలకు ఆదేశాలు జారీ చేశారు. భూమి కేటాయింపులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి సూచించారు.అనంతరం చండూరు మండలం బంగారుగడ్డ శివారులో ఇటీవల శంకుస్థాపన చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణ స్థలాన్ని సందర్శించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కనీసం 50 సంవత్సరాలపాటు ఉపయోగపడే విధంగా, మెయిన్ రోడ్డుకు అనుసంధానంగా భవనం నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. అదనంగా పక్కనే ఉన్న దేవాదాయ శాఖ భూమిని ఆరోగ్య కేంద్రానికి కేటాయించాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో ఫోన్‌లో మాట్లాడగా, అవసరమైన నివేదికలు తెప్పించి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, సర్వేయర్ నాగరాజు, మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ లు

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**



**ఖమ్మంజిల్లా ప్రతినిధి, ఏప్రిల్20(వుదయం ):** ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించా లని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ పి. శ్రీనివాస్ రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రాయల గోవింద రావు పీఎం ఉపాధి కల్పన పథకం క్రింద ఈడిపి ట్రైనింగ్ అందుబాటులో లేకపోవడం ఆన్లైన్ పోర్టల్ లోపల లోన్ ప్రాసెస్ ఆలస్యం అవుతున్న విషయం గురించి ఫిర్యాదు అందించగా కే.వి.ఐ.బి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం చిన్న గోపతీ గ్రామానికి చెందిన జి. ప్రసాద్ రావు తనకు సర్వే నెంబర్ 131 లో 39 గుంటల భూమి ఉందని, 19.5 గుంటల భూమి పట్టా పాస్ పుస్తకం ఉందని, మిగిలిన 19.5 గుంటల భూమి పట్టా పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం అల్లిపురం గ్రామానికి చెందిన ఎస్కే హుస్సేన్ తనకు 4 సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చిందని , తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# మాజీ' పదవి ప్రస్తావనపై బెదిరింపులు అనుచితం



**-సీనియర్ జర్నలిస్టు టి. ఎస్. చక్రవర్తి**

ఖమ్మం, వుదయం బ్యూరో ఏప్రిల్ 20: సామాజిక మాధ్యమాల్లో తనపై వస్తున్న వ్యాఖ్యలు, అభ్యంతరాలపై సీనియర్ జర్నలిస్టు టి. ఎస్. చక్రవర్తి స్పందించారు. గతంలో నిర్వహించిన బాధ్యతలను ప్రస్తావించడం సహజమని స్పష్టం చేస్తూ, వ్యక్తిగత స్వేచ్ఛను అడ్డుకునే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. తాను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన విషయం వాస్తవమని, ఆ పదవి నుంచి స్వచ్ఛందంగా వైదొలిగిన అనంతరం 'మాజీ జిల్లా అధ్యక్షుడు'గా పేర్కొనడం పూర్తిగా చట్టబద్ధమని తేల్చిచెప్పారు.'మాజీ' అనే పదాన్ని ఉపయోగించవద్దని కొందరు బెదిరింపులకు దిగడం తీవ్రంగా ఖండనీయమని ఆయన అన్నారు. ఇటువంటి చర్యలు భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 ప్రకారం నేరపూరితమవుతాయని హెచ్చరిస్తూ, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు. అదే సమయంలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) ప్రకారం ప్రతి పౌరునికి అభిప్రాయ వ్యక్తీకరణ స్వేచ్ఛ హక్కు ఉందని గుర్తుచేశారు.జర్నలిస్టుగా తాను ఎప్పుడూ సమస్యల పైనే స్పందించానని, పదవులకు అతుక్కుపోయే స్వభావం తనది కాదని పేర్కొన్నారు. సిద్ధాంత పరమైన విభేదాలు సహజమని, అయితే అవి వ్యక్తిగత శత్రుత్వంగా మారవని స్పష్టం చేశారు. యూనియన్లు, వర్గాలకు అతీతంగా జర్నలిస్టులందరినీ తన సోదరులుగా భావిస్తున్నానని, పరస్పర గౌరవం, సహకారంతోనే జర్నలిజం విలువలు నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

## జనగణన–2027కు సిద్ధం

# ప్రతి పౌరుడి సహకారం తప్పనిసరి: కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్గొండ,ఏప్రిల్20 (వుదయం) :** భారత జనగణన-2027 నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.జనగణన చట్టం, 1948 , జనగణన నియమాలు, 1990 ప్రకారం ఈ ప్రక్రియ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. దేశంలోని గ్రామాలు, పట్టణాల స్థాయిలో గృహ పరిస్థితులు, జనాభా, విద్య, మతం, ఉపాధి, వలసలు, జనన రేటు వంటి కీలక వివరాలను సేకరించే ప్రధాన ప్రక్రియ జనగణన అని వివరించారు. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వ విధానాలు రూపొందించడం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం, నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్ల నిర్ణయం వంటి అంశాలు చేపడతారని తెలిపారు.జనగణన సమయంలో అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, ప్రతి పౌరుడు తనకు తెలిసిన మేరకు నిజమైన సమాచారం ఇవ్వడం చట్టబద్ధ బాధ్యత అని స్పష్టం చేశారు. మహిళల వ్యక్తిగత గౌరవం కాపాడుతూ వివరాలు సేకరిస్తారని పేర్కొన్నారు. ప్రతి గృహ యజమాని జనగణన సిబ్బందికి సహకరించి, ఇళ్లపై గుర్తులు లేదా సంఖ్యలు వేయడానికి అనుమతించాలని, అధికారులు ఇచ్చే ఫారాలను పూర్తి చేసి ఖచ్చితమైన వివరాలతో సమర్పించాలని కోరారు. జనగణన పనిలో అంతరాయం కల్పించడం, తప్పుడు సమాచారం ఇవ్వడం, అధికారులకు ప్రవేశం నిరాకరించడం వంటి చర్యలు చట్టపరంగా శిక్షార్హమని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు జరిమానా లేదా జైలు శిక్ష విధించబడే అవకాశముందని తెలిపారు.జనగణనలో సేకరించిన వ్యక్తిగత సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని,ఎటువంటి కోర్టులో సాక్ష్యంగా ఉపయోగించబడదని స్పష్టం చేశారు. అందువల్ల ప్రజలందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే జారే చేతుల మీదుగా అంగన్వాడి టీచర్లకు మొబైల్స్ పంపిణీ

**అంగన్వాడీ టీచర్ల పనితీరు బేష్ ఎమ్మెల్యే జారే**



**దమ్మపేట ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి ):** దమ్మపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం మొబైల్ ఫోన్లను ఉచితంగా అందిస్తున్న నేపథ్యంలో 134 మంది టీచర్లకు ఆయన చేతుల మీదుగా సెల్ ఫోన్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమానికి అంగన్వాడి సేవలు ఎంతో కీలకమని వారికి సాంకేతిక సదుపాయాలు అందించడం ద్వారా అంగన్వాడి టీచర్లు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించ గలరని డిజిటల్ సేవల వినియోగంతో లబ్ధిదారులకు వేగవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు అదేవిధంగా అంగనవాడి టీచర్ గా పని చేసేవారు అదృష్టవంతులని చిన్నపిల్లలను సొంత తల్లిగా భావిస్తూ వాళ్లకు ఆటలు పాటలు నేర్పుతూ బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి వారికి అవకాశం కలదని ఆయన అన్నారు అదే విధంగా నియోజకవర్గంలోని అంగనవాడి టీచర్ల పనితీరు చాలా బాగుందని ఆయన కొనియాడారు అనంతరం దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడి నిర్మాణం పూర్తి అయిన 25 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు సొంత ఇల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రజల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి శ్రీనివాస్ , స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి ఎంపీడీవో రవీందర్ రెడ్డి , నియోజకవర్గ హౌసింగ్ పరిశీలకులు జి రాము , ఐసిడిఎస్ అధికారులు హౌసింగ్ అధికారులు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు , వివిధ వార్డుల మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్ , రావు గంగాధర్ రావు , టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు , చిన్నశెట్టి యుగంధర్ , పగడాల రాంబాబు , కందుల వెంకటేశ్వరరావు , జగ్గారం సర్పంచి వంకా జానకి రాముడు , అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి , పట్వారిగూడెం ఉపసర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి .



**దమ్మపేట ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ

దమ్మపేట మండలంలోని రైతు సోదరులకు తెలియజేయునది ఏమనగా

మన మండలంలో 11 200 మంది రైతులకు గాను 8200 మంది రైతులు మాత్రమే రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది . ఈ రైతు రిజిస్ట్రేషన్ అనేది ప్రతి ఒక్క పథకానికి ముఖ్యంగా పీఎం కిసాన్ ఎరువుల విక్రయాలు మరియు ఇతర కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు రైతు రిజిస్ట్రేషన్ అనేది తప్పనిసరి కావున ప్రతి ఒక్క రైతు యొక్క రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాల్సిన అవసరం ఉంది దీనిలో భాగంగా మన మండలంలో సుమారు 3100 మంది రైతులు ఇంకా రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేయించుకోలేదు వీరు లో ఎక్కువ గా ఇతర ప్రదేశాల్లో ఉన్నవారు ఎక్కువగా ఉన్నారు . వీరు వారి దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రానికి గాని అదేవిధంగా సి ఎస్ సి సెంటర్ ద్వారా గాని లేదా వ్యవసాయ విస్తరణాధికారిని గాని సంప్రదించి ఈ రైతు రిజిస్ట్రేషన్ అనేది తప్పనిసరిగా చేయించుకోవాలని లేనియెడల పథకాలు వర్తింపు నిలుపుదల జరుగును కావున దయచేసి మిగిలిన వారందరూ రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము ఆయన తెలియజేశారు

# పేదరికాన్ని జయించి ఎన్ఐటీలో అడుగు పెట్టిన ఆదివాసి బాలిక వాగే సంధ్య విజయగాథకు ఐటిడీఏ నుంచి ఘన సన్మానం



**భద్రాచలం 20 ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి):** పేదరికం అడ్డంకి కాదు, పట్టుదల ఉంటే శిఖరాలు అందుకోవచ్చు అని నిరూపించిన ఆదివాసి బాలిక వాగే సంధ్య విజయగాథ భద్రాద్రి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ పాఠశాలలో సాధారణ పరిస్థితుల్లో చదువుకుంటూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం దుర్గాపూర్‌లోని ఎన్ఐటీ లో బీటెక్ సీటు సాధించడం ఆమె అసాధారణ ప్రతిభకు నిదర్శనమని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ పేర్కొన్నారు.దుమ్ముగూడెం మండలం పేరాయిగూడెం గ్రామానికి చెందిన వాగే సంధ్య చిన్ననాటి నుంచే చదువుపై ప్రత్యేక ఆసక్తి చూపుతూ ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ తన లక్ష్యాన్ని చేరుకుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఆమె స్వీయ నమ్మకం, నిరంతర శ్రమతో ఈ స్థాయికి ఎదగడం విశేషమని అధికారులు కొనియాడారు. సోమవారం భద్రాచలం ఐటిడీఏ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంధ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు ఉన్నత విద్య కొనసాగించేందుకు ఐటిడీఏ తరఫున రూ.50,000ల ప్రోత్సాహక చెక్కును అందజేశారు. ఈ ఆర్థిక సహాయం ఆమె భవిష్యత్ చదువులకు తోడ్పడుతుందని అధికారులు తెలిపారు.ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల విద్యార్థుల్లో అపార ప్రతిభ దాగి ఉందని, సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం లభిస్తే వారు జాతీయ స్థాయిలో రాణించగలరని అన్నారు. వాగే సంధ్య విజయం అందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.అలాగే, సంధ్య వంటి విద్యార్థులు తమ గ్రామాల్లోని చిన్నారులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఖాళీ సమయాల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పడం, పోటీ పరీక్షలపై అవగాహన కల్పించడం, చదువు పట్ల ఆసక్తి పెంచేలా స్ఫూర్తినివ్వడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ,

పిల్లల చదువుకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంత ముఖ్యమో ఈ ఘటన ద్వారా తెలుస్తుందని చెప్పారు. కష్టాలు ఉన్నప్పటికీ చదువులో వెనుకడుగు వేయకుండా పిల్లలను ప్రోత్సహిస్తే వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు.ఇక సంధ్యను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉన్నత విద్యలో మరింత కృషి చేసి తన ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటుకోవాలని సూచించారు. స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ పథకాలు, విద్యార్థి రుణాలు వంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులపై భారం తగ్గించేలా ఆలోచించాలన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని సంధ్యకు అభినందనలు తెలిపారు. గ్రామస్థులు, బంధువులు కూడా ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరై సంధ్య విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు.సంధ్య విజయంతో పేరాయిగూడెం గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామంలోని చిన్నారులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించాలని సంకల్పిస్తున్నారు.

ఈ విజయగాథ గిరిజన ప్రాంతాల్లో విద్యా చైతన్యానికి కొత్త దారులు తీసుకురావడం ఖాయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.మొత్తానికి, వాగే సంధ్య సాధించిన ఈ విజయకథ కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితుల్లోనైనా లక్ష్యాలను సాధించవచ్చని మరోసారి రుజువు చేస్తూ, గిరిజన విద్యార్థుల్లో నూతన ఆశలను నింపుతోంది.

# ఫెస్టివల్‌లో భద్రగిరి మార్ట్ స్టాల్‌కు భారీ స్పందన గిరిజన మహిళల ఉత్పత్తులకు విశేష ఆదరణ



**భద్రాచలం 20 ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి**

సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్న ఎస్‌హెచ్‌జి మహిళా గ్రూపులు, గిరిజన సంఘాలు మరియు ఇతర ప్రైవేట్ సంస్థలు తయారు చేస్తున్న నాణ్యమైన ఆహార పదార్థాలకు ప్రాచుర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌లో ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశాల మేరకు భద్రగిరి మార్ట్ ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ జిసిసి మేనేజర్ జయరాజ్ తెలిపారుకొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఈ ఫుడ్ ఫెస్టివల్ ప్రజలను విపరీతంగా ఆకర్షించింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులు భద్రగిరి మార్ట్ స్టాల్‌ను సందర్శిస్తూ, అక్కడ ప్రదర్శించిన ఆర్గానిక్ నిత్యవసర సరుకులు, మిల్లెట్ బిస్కెట్లు, రాగి, జొన్న, సజ్జలతో తయారు చేసిన ఆరోగ్యకరమైన పదార్థాలు, జిసిసి ఉత్పత్తులు మరియు గిరిజన మహిళలు స్వయంగా తయారు చేసిన సాంప్రదాయ వంటకాలను ఆసక్తిగా పరిశీలించారు.

ప్రస్తుతం ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో రసాయన రహిత ఆర్గానిక్ ఉత్పత్తులు, మిల్లెట్ ఆధారిత ఆహార పదార్థాలకు ప్రజల నుంచి విపరీతమైన ఆదరణ లభిస్తున్నది. స్టాల్ వద్దకు వచ్చిన ప్రజలు ఉత్పత్తుల నాణ్యత, తయారీ విధానం గురించి తెలుసుకుని, పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేశారు. ముఖ్యంగా మిల్లెట్ బిస్కెట్లు, పిండిపదార్థాలు, సహజ ధాన్యాలు ఎక్కువగా విక్రయమయ్యాయి.ఈ సందర్భంగా జిసిసి మేనేజర్ జయరాజ్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో మహిళలు ఎంతో శ్రమతో తయారు చేస్తున్న ఉత్పత్తులకు సరైన మార్కెట్ లభించకపోవడం ఒక ప్రధాన సమస్యగా ఉన్నదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ఈ ఫుడ్ ఫెస్టివల్ ఒక మంచి వేదికగా మారిందని, భద్రగిరి మార్ట్ ద్వారా ఈ ఉత్పత్తులను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని చెప్పారు.

# *అశ్వారావుపేటలో "కలికలు" పుస్తకావిష్కరణ



**లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె**

**అశ్వారావుపేట ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి ):** అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో విద్యా అభివృద్ధి కోసం గౌరవ ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే రూపొందించిన "కలికలు" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు

అనంతరం ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సిఎంఆర్ఎఫ్ ) చెక్కులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు అత్యవసర వైద్య చికిత్సల సమయంలో ఆర్థిక ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారుప్రజల సంక్షేమం అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రభుత్వానికి ముఖ్యమని నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు , మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ , తుమ్మా రాంబాబు , జూపల్లి ప్రమోద్ , కోలా లక్ష్మీనారాయణ , మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు , కాంప్లెక్స్ హెచ్ఎం లు హరిత , షహీనాబేగం, కొండలరావు, వీరేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ కార్మికులకు న్యాయం ఎప్పుడూ? పెండింగ్ వేతనాలపై సిఐటియు గళమెత్తింది




**నల్గొండ20 ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి**

మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం దొడ్డి కొమరయ్య భవనంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్తయ్య మాట్లాడుతూ, నల్గొండ జిల్లాలో 690 గ్రామాలకు తాగునీరు అందిస్తున్న మిషన్ భగీరథ కార్మికులు తక్కువ వేతనాలతోనే కష్టపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కార్మికులకు నెలకు రూ.10,000 నుండి రూ.12,000 వరకు మాత్రమే వేతనాలు అందుతున్నాయని, అవి కూడా ప్రతినెల చెల్లించకుండా ఆరు నెలలకు ఒకసారి చెల్లించడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా అధికారుల సమక్షంలో కాంట్రాక్టర్లతో కుదిరిన ఒప్పందం ప్రకారం పెంచిన వేతనాలను జనవరి నెల నుంచే అమలు చేసి, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో, మిషన్ భగీరథ కార్మికులను కూడా ఆ కార్పొరేషన్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ల వద్ద సిఐటియు జెండాలను ఎగురవేసి కార్మిక వర్గ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జంజరాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కుద్దల సైదులు, ఉపాధ్యక్షుడు నేలపట్ల అశోక్, కోశాధికారి ఉయ్యాల మురళి, శంకర్, ఆంజనేయులు, పరమేష్, కృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వేంసూర్ మండల సర్పంచుల ఉపాధ్యక్షుడిగా



ఖమ్మం ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి ) ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండల సర్పంచుల ఉపాధ్యక్షుడిగా మందపాటి వెంకటరెడ్డి ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మందపాటి వెంకటరెడ్డిని ఏకగ్రీవంగా వేంసూరు మండలం సర్పంచుల ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు .

# ఉపాధి కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు బకాయి చెల్లింపుల కోసం ఆందోళనకు పిలుపు

**నల్గొండ 20 ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి**

ఉపాధి హామీ కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ డిమాండ్ చేశారు. ఈ నెల 23న ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ మండలం అన్నేపర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఆమె, కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టాల వల్ల ఉపాధి కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పాత చట్టంలో ఉన్న అనేక సౌకర్యాలు తొలగించబడటంతో పాటు, పనికి వెళ్లేందుకు ఐక్యాప్షన్ విధానం అమలు చేయడం వల్ల కార్మికులు పనికి దూరమవుతున్నారని తెలిపారు.

పని ప్రదేశాల్లో కనీసం తాగునీరు కూడా అందించడం లేదని, ఈ విధానాలు కొనసాగితే ఉపాధి హామీ పథకం భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు నెలలుగా పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం నిధుల వాటాను తగ్గించగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన నిధులు కేటాయించడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ పరిస్థితులపై రాష్ట్రవ్యాప్తంగా సమరశీల పోరాటాలు అవసరమని, అందులో భాగంగా ఏప్రిల్ 20 నుండి 25 వరకు అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 23న నల్గొండ ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించి అధ్యక్షుడిగా పి. శ్రీరామ్ రెడ్డి, కార్యదర్శిగా ఎం. జ్యోతి, ఉపాధ్యక్షురాలిగా డి. కళ్యాణి, సహాయ కార్యదర్శిగా పి. సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా ఎన్. నాగలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో మేడారపు సైదులు, తోటకూరి నరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ బోగరి ఈశ్వరమ్మ, లింగమ్మ, యాదయ్య, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు కూడా ఆలోచించకుండా వచ్చిన భక్తులు – నిత్య కళ్యాణానికి అపార రద్దీ



**భద్రాచలం 20/4/26 వుదయం ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వద్ద ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ భక్తుల రద్దీ ఏమాత్రం తగ్గలేదు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి నిత్య కళ్యాణాన్ని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాయి. ఎండల తీవ్రతను లెక్కచేయకుండా చిన్నపిల్లలతో పాటు వృద్ధులు కూడా క్యూలైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకోవడం విశేషం. నిత్య కళ్యాణం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించగా, భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎండల తీవ్రత దృష్ట్యా తాగునీటి సదుపాయం, చల్లని నీటి పంపిణీ, షెల్టర్లు ఏర్పాటు చేయడం, క్యూలైన్లను సక్రమంగా నిర్వహించడం వంటి చర్యలు చేపట్టి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సేవలు అందించారు.అదేవిధంగా, భక్తుల కోసం అన్నదానం కూడా సమర్థవంతంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు ఆకలితో వెళ్లకూడదనే ఉద్దేశంతో ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేసి, శుభ్రతతో కూడిన ఆహారం అందించారు. ఎండల సమయంలో భక్తులకు ఇది ఎంతో ఉపశమనం కలిగించిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.అదనంగా, భక్తులు ఎండల వల్ల ఇబ్బందులు పడకుండా వైద్య సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచి అత్యవసర సేవలు అందుబాటులో ఉంచారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్నప్పటికీ ఎక్కడా గందరగోళం లేకుండా క్రమశిక్షణతో కార్యక్రమాలు నిర్వహించడం దేవస్థానం సిబ్బంది పనితీరుకు నిదర్శనంగా నిలిచింది. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు పొందేందుకు వచ్చిన భక్తులు ఎండలను సైతం లెక్కచేయకుండా భక్తి భావంతో పాల్గొనడం ఈ క్షేత్ర మహిమను మరోసారి చాటిచెప్పింది.

# వుదయం సినిమా

MOVIE TIME!

## అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్ 'పురుష:'

ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ కామెడీ కమర్షియల్ ఎంటర్టైనర్‌గా 'పురుష:' రూపొందుతోంది. ఈ మూవీకి శ్రవణ్ భరద్వాజ్ సంగీతాన్ని అందిస్తున్నారు.
నటీనటులు : పవన్ కళ్యాణ్ బత్తుల, సప్తగిరి, కసిరెడ్డి రాజ్‌కుమార్, రాయంచ కొక్కుర, వెన్నెల కిషోర్ తదితరులు
సాంకేతిక సిబ్బంది
బ్యానర్: కళ్యాణ్ ప్రొడక్షన్స్
సమర్పణ : సరస్వతి బత్తుల
నిర్మాత: బత్తుల కోటేశ్వరరావు
దర్శకుడు: వీరు వులవల
సంగీత దర్శకుడు: శ్రవణ్ భరద్వాజ్
సినిమాటోగ్రఫీ: సతీష్ ముత్యాల
ఎడిటర్: కోటి
ఆర్ట్ డైరెక్టర్: రవిబాబు దొండపాటి
సాహిత్యం: అనంత్ శ్రీరామ్



## 20 లక్షల వైద్య సహాయం అందించిన
# మెగాస్టార్ చిరు



మెగాస్టార్ చిరంజీవి గొప్పతనం వెండి తెరపైనే కాదు నిజజీవితంలో కూడా ఎంతో ఉన్నతంగా నిలుస్తుందని మరోసారి నిరూపించారు.గుండెకి సంబంధించిన అత్యవసర శస్త్రచికిత్స కోసం మేకప్ ఆర్టిస్ట్ శివనాథ్ (శివ) కు 10.5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు మెగాస్టార్. అంతేకాకుండా అపోలో ఆసుపత్రిలో వ్యక్తిగతంగా వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకుని, పూర్తి చికిత్స అందేలా చూసుకున్నారు.అదే సమయంలో తన మాజీ మేనేజర్ కె.వి. నరసయ్య కుటుంబానికి కూడా అండగా నిలిచారు మెగాస్టార్.. ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వైద్య బిల్లులపై రాయితీని ఇప్పించడానికి చిరంజీవి స్వయంగా ఆసుపత్రి అధికారులతో మాట్లాడారు. ఫైనల్ బిల్లును కూడా స్వయంగా చెల్లించారు మెగాస్టార్. మరో 5 లక్షలను తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్‌కు విరాళంగా అందించారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే తన నిబద్ధతను ఆయన నిరంతరం కొనసాగిస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి బిగ్ స్క్రీన్ పైనే కాదు, నిజజీవితంలో దయ, దానం, ఉదారతలో కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు చిరంజీవి.

## న్యూ-ఏజ్ రొమాంటిక్ కామెడీ మూవీ ఘనంగా ప్రారంభం



'తొలి ప్రేమ', 'హ్యాపీ', 'ఉల్లాసంగా ఉత్సాహంగా', 'డార్లింగ్' వంటి యూత్‌ఫుల్ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాపులరైన దర్శకుడు ఎ. కరుణాకరన్, యంగ్ హీరో బెల్లంకొండ గణేష్‌తో కలిసి గోల్డెన్ టర్టిల్ ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మౌనికా రెడ్డి నిర్మాణంలో ఒక న్యూఏజ్ రొమాంటిక్ కామెడీ చిత్రం చేస్తున్నారు.
ముగ్గురు డిఫరెంట్ క్రియేటివ్ మైండ్స్ కలయిక ఈ ప్రాజెక్ట్‌ను ప్రత్యేకంగా నిలుపుతోంది. కరుణాకరన్ తనదైన శైలిలో సాఫ్ట్, ఎమోషనల్ లవ్ స్టోరీని అందిస్తుండగా, దర్శకుడు అనుదీప్ కెవీ తన యూనిక్ క్విర్కీ హ్యూమర్, షార్ప్ స్టైల్ డైలాగ్స్‌తో కథకు న్యూ కలర్ తెస్తున్నారు. ఆయన డైలాగ్ రైటర్‌గా పనిచేయడం ఫన్ ఫ్రెష్‌నెస్ మరింత పెరగనుంది.
స్టార్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఎనర్జిటిక్, చార్ట్‌బస్టర్ పాటలతో పేరు తెచ్చుకున్న ఆయన సంగీతం ఈ చిత్రానికి యూత్‌ఫుల్ వైబ్‌ను తీసుకురానుంది. లవ్. ఎంటర్టైమెంట్ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ ఆయన మ్యూజిక్ ఉండబోతోంది.కరుణాకరన్, అనుదీప్, భీమ్స్..
ఈ ముగ్గురు కలయిక ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిస్తోంది. ప్రతి ఒక్కరూ తమదైన ప్రత్యేక శైలిని జోడించి ఒక ఫుల్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకోస్తున్నారు.ఈ సినిమా గ్రాండ్ పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. ప్రముఖ దర్శకుడు వీవీ వినాయక్ తొలి క్లాప్ ఇవ్వగా, అనుదీప్ కెవీ స్క్రిప్ట్ అందించి కెమెరా ఆన్ చేశారు. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుండగా, నటీనటులు, సాంకేతిక బృందం గురించి మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.
తారాగణం: బెల్లంకొండ గణేష్
సాంకేతిక సిబ్బంది:
దర్శకత్వం: ఎ. కరుణాకరన్
డైలాగ్స్: అనుదీప్ కెవి
నిర్మాత: మౌనిక రెడ్డి బ్యానర్: గోల్డెన్ టర్టిల్ ఎంటర్‌టైన్‌మెంట్స్సం గీతం: భీమ్స్ సిసిరోలియో

## నాని క్లాప్ తో ప్రారంభమైన
# హీరో విజయ్ మూవీ



ఇండియన్ సినిమాను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లేందుకు తనదైన ముందడుగు వేశారు హీరో విజయ్ దేవరకొండ. హాయ్ నాన్న ఫేమ్ డైరెక్టర్ శౌర్యువ్ తో విజయ్ దేవరకొండ హ్యూజ్ గ్లోబల్ ప్రాజెక్ట్ చేస్తున్నారు. టాప్ ఇంటర్నేషల్ టెక్నీషియన్స్ ఈ మూవీకి వర్క్ చేస్తుండటం విశేషం. వైరా బ్యానర్ ఈ ప్రెస్టీజియస్ మూవీని నిర్మిస్తోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నేచురల్ స్టార్ నాని క్లాప్ ఇచ్చారు.
.యానిమల్, ఓం శాంతి ఓం వంటి చిత్రాలకు పనిచేసిన సురేష్ సెల్వరాజన్ ఈ సినిమా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. పలు సూపర్ హిట్ చిత్రాల కంపోజర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇండియన్ సినిమాకు గ్లోబల్ స్థాయి క్రేజ్ తీసుకురావడంలో వారణాసి, రాకా చిత్రాల్లా విజయ్ శౌర్యువ్ మూవీ కూడా ప్రయత్నిస్తోంది. మైథాలజికల్ యూనివర్స్ బ్యాక్ డ్రాప్ లో రూపొందనున్న ఈ సినిమా ఒక కొత్త ప్రపంచాన్ని ప్రేక్షకులకు చూపించనుంది.నటీనటులు విజయ్ దేవరకొండ, తదితరులు
టెక్నికల్ టీమ్
కాస్ట్యూమ్ డిజైనర్ సచిన్ లోవలేకర్
ఎడిటర్ ప్రవీణ్ ఆంటోనీ
మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్
వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ ఎరిక్ డస్ట్
ప్రొడక్షన్ డిజైనర్ సురేష్ సెల్వరాజన్
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ అలెజాండ్రో మార్టినెజ్
పీఆర్ఓ జీఎస్‌కే మీడియా (సురేష్ శ్రీనివాస్)
బ్యానర్ వైరా
స్క్రిప్ట్, డైరెక్షన్ శౌర్యువ్

## 'స్లమ్ డాగ్' ఫుల్ స్వింగ్ లో
# జరుగుతున్న పోస్ట్-ప్రొడక్షన్ వర్క్స్



డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ స్టార్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'స్లమ్ డాగ్' షూటింగ్ పూర్తైంది. ప్రస్తుతం అన్ని భాషల్లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. '33 టెంపుల్ రోడ్' అనే గ్రిప్పింగ్ ట్యాగ్‌లైన్‌తో ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, జెబి మోహన్ పిక్చర్స్ జెబి నారాయణరావు కొండ్రోల్లాతో కలిసి నిర్మిస్తున్నారు.
పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'బద్రీ' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన పూరి జగన్నాథ్, ఆ సినిమా విడుదలై 26 ఏళ్లు పూర్తిచేసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ సేతుపతి తన దర్శకుడిని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో స్పెషల్ పోస్ట్ షేర్ చేశారు.
"పూరి గారి ప్రయాణం అద్భుతం..
సినిమా రంగంలో 26 సంవత్సరాలు అంటే కేవలం మైలురాయి కాదు... ధైర్యం, నమ్మకం, భయంలేని ఆలోచనలతో నిర్మించిన ఒక లెగసీ.
డియర్ పూరి సర్, #స్లమ్ డాగ్ - 33 టెంపుల్ రోడ్ చిత్రంలో మీతో పని చేయడం నాకు ఎంతో ఆనందం. నటులుగా మేము ఎప్పుడూ మమ్మల్ని నమ్మి, మా కంఫర్ట్ జోన్ దాటి తీసుకెళ్లే దర్శకులను కోరుకుంటాం... మీరు అది ఎంతో అద్భుతంగా చేస్తారు.
తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతున్న 'స్లమ్ డాగ్'ను తమిళనాడు ఎన్నికల తర్వాత ప్రమోషన్స్ ప్రారంభించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.
తారాగణం: విజయ్ సేతుపతి, సంయుక్త, టబు, దునియా విజయ్ కుమార్
**సాంకేతిక సిబ్బంది:**
రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్
నిర్మాతలు: పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, JB నారాయణరావు కొండ్రోల్లా
సమర్పణ: చార్మీ కౌర్
బ్యానర్: పూరి కనెక్ట్స్

## టీఎఫ్‌డీఏ కోసం ముప్పై కోట్లతో సినిమాలు నిర్మిస్తున్న శ్రీనివాసరావు

**శతసహస్ర కృతజ్ఞతాభివందనాలు - తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ (TFDA) అధ్యక్షులు వి.ఎన్. ఆదిత్య**



ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ (TFDA) ఆధ్వర్యంలో ముప్పై కోట్ల బడ్జెట్‌తో పది సినిమాల్ని నిర్మించనున్నారు. ఈ మేరకు టీఎఫ్‌డీఏ సోమవారం నాడు మీడియా సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి చదలవాడ శ్రీనివాసరావు హాజరయ్యారు. వి.ఎన్. ఆదిత్య, ట్రెజరర్ సాయి రాజేష్, వైస్ ప్రెసిడెంట్ సముద్ర, ప్రముఖ దర్శకులు నవీన్ మేడారం, అజయ్ కుమార్, ప్రసన్న కుమార్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో..
వి.ఎన్. ఆదిత్య మాట్లాడుతూ .. 'మా కమిటీ కొత్తగా ఎన్నికైంది. మేం విద్య, వైద్యం, ఉపాధి అనే అంశాల మీదే ఫోకస్ పెట్టాం. చదలవాడ శ్రీనివాసరావు గారు ఉగాది నాడు ఓ గొప్ప ఆలోచనను మాతో పంచుకున్నారు. నిర్మాతలుంటేనే మా దర్శకులు మనుగడ కొనసాగించగలరు. మా డైరెక్టర్ అసోసియేషన్‌లోని మెంబర్లు చెప్పిన కథలు, బౌండెడ్ స్క్రిప్టుల్ని ఫిల్టర్ చేస్తున్నాం. వరం.. అని అన్నారు.సాయి రాజేష్ మాట్లాడుతూ .. 'టీఎఫ్‌డీఏకి ట్రెజరర్‌గా ఉండటం గర్వంగా ఉంది. విద్య, వైద్యం, ఉపాధి అనే నినాదంతో మేం ఎన్నికల్లో గెలిచాం. ఉపాధి ఎలా కల్పించ ప్రముఖ దర్శకులు సముద్ర మాట్లాడుతూ .. 'ఎన్నికలయ్యాక మేం చదలవాడ శ్రీనివాసరావు గారికి ఇంటికి వెళ్లి కలిశాం. ఉగాది నాడు మాకు ఆయన ఇచ్చిన వరమే ఇది. కొత్త వాళ్లను ఎంకరేజ్ చేయండని ఆయన అన్నారు. పది సినిమాలు తీయండి.. నష్టమొస్తే పట్టించుకోకండి.. లాభం వస్తే యాభై శాతం టీఎఫ్‌డీఏకి ఇస్తానని ఆయన అన్నారు. బడ్జెట్, సబ్జెక్ట్ పరంగా మేమంతా జాగ్రత్తగా ఉంటాం. పది సినిమాల్ని హిట్ చేస్తామని హామీ ఇస్తున్నామ'ని అన్నారు.

## "గేదెల రాజు"
# నాకు సమ్ థింగ్ స్పెషల్ మూవీ



సినిమా లవర్స్ అందరికీ "గేదెల రాజు" నచ్చుతుంది యాక్టర్, మ్యూజిక్ డైరెక్టర్ రఘు కుంచె
రఘుకుంచే టైటిల్ పాత్ర పోషిస్తున్న చిత్రం 'గేదెలరాజు'. కాకినాడ తాలుకా సినిమా ట్యాగ్‌లైన్. రఘుకుంచే తో పాటు రామచంద్రం పుణ్యమూర్తుల, వికాస్, టీనా శ్రావ్య, మౌనిక, రవి చిన్నిబిల్లి తదితరులు నటించిన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు విడుదలై మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మోటూరి టాకీస్ పతాకంపై రఘు కుంచె సమర్పిస్తున్న ఈ చిత్రానికి చైతన్య మోటూరి దర్శకత్వం వహించారు. ఇంటర్వెల్ ఫైట్ ఆకర్షణగా నిలుస్తుంది. ఆ ఫైట్ లో డూప్ కత్తులు దొరక్క నిజం కత్తులు వాడారు. అవి ఎక్కడ గాయపరుస్తాయో అని భయమేసింది. ఒక సీన్ లో భాగంగా ఫిష్ మార్కెట్ లో రాత్రంతా ఉండాల్సివచ్చింది. నటుడిగా హ్యాపీగా ఉండే సినిమాలే కాదు ఇలా కష్టపడే సందర్భాలూ వస్తాయి అనిపించింది.
గెదెలరాజు క్యారెక్టర్ ను డైరెక్టర్ డిజైన్ చేసిన విధానం చూస్తుంటే నాకే వాడిని చంపాలనిపించేంత కోపం వచ్చింది. రేపు మీరు సినిమా చూశాక ఏమంటారో అనిపిస్తోంది. ఈ సినిమా చూసిన వాళ్లంతా ఆర్టిస్టుగా, మ్యూజిక్ డైరెక్టర్ గా బాగా పర్ ఫార్మ్ చేశావని ప్రశంసిస్తున్నారు. అయితే ఆర్టిస్టుగానే కాస్త ఎక్కువ క్రెడిట్ తీసుకుంటాను. మూవీస్ రెగ్యులర్ గా చూసే ఆడియెన్స్ కొన్ని సినిమాల ఫేట్ మారుస్తుంటారు. ఈ మూవీ లవర్స్ కు మా సినిమా తప్పకుండా నచ్చుతుందని నమ్మకం ఉంది.
విలన్ గానే నటించాలని లేదు. ఆఫర్స్ రావడాన్ని బట్టి ముందుకు వెళ్తుంటా. పయనం, అఖండ 2 రైటర్ కల్యాణ చక్రవర్తి రూపొందిస్తున్న సినిమా ఒకటి చేస్తున్నా. అల్లరి నరేష్ గారి సినిమాలోనూ ఒక మంచి రోల్ చేస్తున్నా.

## నటుడు జగపతిబాబు
# చేతుల మీదగా "కొణికి లక్స్"



హెయిర్ స్టైల్ చేయడంలో తెలుగు చిత్ర పరిశ్రమలో ఎంతో ఫేమస్ అయిన రామ్ కొణికి ఇప్పుడు కొత్తగా "కొణికి లక్స్" పేరిట స్కిన్ కేర్ ప్రారంభించడం జరిగింది. టాలీవుడ్ స్టార్ నటులకు, సెలెబ్రిటీకు హెయిర్ స్టైల్ చేయడంలో ఇప్పటికే ఎంతో మంచి తెచ్చుకున్నా రామ్ కొనికి ఇప్పుడు డెర్మటాలజిస్ట్ డాక్టర్ అలేఖ్య రెడ్డి గారు నేతత్వంలో ఎంతో నైపుణ్యం ఉన్న వారి చేత ఎంతో ఆధునిక టెక్నాలజీ తో సర్టిఫైడ్ పరికరాల ద్వారా పర్సనల్ కేర్ తీసుకుని ప్రొటోకాల్ ప్రకారం స్కిన్ కేర్ తీసుకునే దిశగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని రోడ్ నెంబర్ 45లో నటుడు జగపతిబాబు గారి చేతుల మీదగా సలూన్ కొణికి వద్దనే ప్రారంభించడం జరిగింది.
ఈ సందర్భంగా నటుడు జగపతిబాబు గారు మాట్లాడుతూ... "నాకు రామ్ తో నా సెకండ్ ఇన్నింగ్స్ లెజెండ్ చిత్రం నుండి నా ప్రయాణం మొదలైంది. అప్పటి నుండి నా ప్రతి హెయిర్ స్టైల్ రామ్ చేసిందే. నాకు రామ్ చాలా దగ్గర వ్యక్తి. తను నన్ను ప్రారంభించాలి అని ఆహ్వానించడం నాకు విశేషమైనది. నాకు ఇప్పటి వరకు నా జీన్స్ వల్ల టెక్నాలజీ ఉపయోంచే అవసరం అంతగా రాలేదు కాని ఇటీవలే కాస్త ఉపయోగించవలసి వచ్చింది, అది కూడా రామ్ చేతుల మీదగానే జరిగింది. గతంతో పోలిస్తే ఎప్పటికప్పుడు రామ్ అప్డేట్ అవుతూ ఉంటారు, ఆ అప్డేట్ మార్పు ఇక్కడ చాలా ముఖ్యం" అన్నారు.
జగపతి బాబు గారి చేతుల మీదగా కొణికి లక్స్ ప్రారంభం కావడం ఎంతో గర్వంగా అనిపిస్తుంది. ఆయనతో నా పరిచయం చాలా కాలం నాటిది. ఆయనకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. సినిమాలో ఆయన క్యారెక్టర్ బట్టి కావాల్సిన విధంగా ఆయన హెయిర్ స్టైల్ మార్చడం జరుగుతుంది. దానికి ఆయన పూర్తిగా సహకారం అందిస్తారు. మేము చేసే ప్రతి పనిలో పూర్తిగా ప్రొఫెషనల్స్ ద్వారా చాలా జాగ్రత్తగా ఉంటాము" అన్నారు.
డాక్టర్ అలేఖ్య రెడ్డి మాట్లాడుతూ... "మేము ముఖ్యంగా ఈ ప్రాసెస్ లో సేఫ్టీ చూస్తాము. అలాగే ఒక వ్యక్తిగతమైన ప్రోటోకాల్ ప్రకారం ముందుకు వెళ్తాము. మా దగ్గర స్కిన్ కు సంబంధించి పూర్తి స్థాయిలో సర్టిఫికేషన్ చేసిన ఆధునిక పరికరాలు ఉన్నాయి" అన్నారు.

## సబ్స్క్రిప్షన్ పై క్లారిటీ ఇచ్చిన హీరోయిన్ అనన్య నాగళ్ళ



ఇటీవల కొందరు సోషల్ మీడియా ఇన్ఫ్యూసర్లు, సెలబ్రిటీలు ఇంస్టాగ్రామ్ లోని సబ్ సెక్షన్ ఆప్షన్ ద్వారా 390 రూపాయలకి ఎక్స్క్లూజివ్ కంటెంట్ అంటూ మొదలు పెట్టడం చూస్తున్నాం. అయితే అదే తరహాలో టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ళ ఇంస్టాగ్రామ్ లో సబ్స్టేషన్ తీసుకోవడంపై అనేక రకాలుగా వాగ్వాదాలు వినిపిస్తున్నాయి. కేవలం సబ్స్క్రిప్షన్ అనేది ఎక్స్క్లూజివ్ కంటెంట్ చూడడానికి మాత్రమే కావడంతో ఇది హైప్ పెంచే ఒక స్ట్రాటజీ లాగా మాత్రమే ఉన్న సమయం లో అనన్య నాగళ్ళ ఈ సబ్స్క్రిప్షన్ పై ఒక క్లారిటీ ఇవ్వడం జరిగింది.

## 'పిఠాపురంలో ... అలా మొదలైంది'



మహేష్ చంద్ర సినిమా టీం బ్యానర్ పై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్. ఎం. మురళి (గోదావరి కిట్టయ్య) 'పిఠాపురంలో ... అలా మొదలైంది' చిత్రాన్ని నిర్మించారు.
నిర్మాత ఆకుల సురేష్ పటేల్ మాట్లాడుతూ .. మహేష్ చంద్ర గారు తీసిన 'ప్రేయసి రావే' అంటే నాకు చాలా ఇష్టం. ఈ కథ ఆయనకు వినిపించాం. డైరెక్టర్ గారు రైటర్ శ్రీరామ్ గారు ఈ కథ మీద బాగా వర్క్ చేసి అద్భుతం గా డైలాగ్ వర్షన్, స్క్రిప్ట్ కంప్లీట్ చేశారు. కరోనా వల్ల ఈ చిత్రం ఆలస్యం అవుతూ వచ్చింది. ప్రెసిడెంట్ గారి పాత్రకు రాజేంద్ర ప్రసాద్ గారిని తీసుకున్నాం. ఆయన ఆ పాత్రకు వంద శాతం న్యాయం చేశారు. మంచి సినిమా తీశామని ఆడియెన్స్ చెబుతారు. ప్రీమియర్‌లో చిత్రాన్ని చూసిన ప్రతీ ఒక్కరూ కన్నీరు పెట్టుకుంటూ బయటకు వచ్చారు. మౌత్ టాక్‌తో మా సినిమా ముందుకు వెళ్తూనే ఉంటుంది' అని అన్నారు.

## ధనుష్ 'కర' సినిమా
# ఏప్రిల్ 30న తెలుగులో భారీ ఎత్తున రిలీజ్

ధనుష్, మమితా బైజు జంటగా కుష్మిత గణేష్ సమర్పణలో డా. ఇషారి కె. గణేష్ నిర్మించిన చిత్రం 'కర'. ఈ మూవీకి విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఏప్రిల్ 30న విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో ధనుష్, మమితా బైజు మిడిల్ క్లాస్ జంటగా కనిపించబోతోన్నారనిపిస్తోంది. భార్యాభర్తలుగా వీరిద్దరి ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది.
రెండు తెలుగు రాష్ట్రాల్లో 'కర' సినిమాని విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ బ్యానర్ మీద సిహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర రిలీజ్ చేస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాష్ సంగీతాన్ని అందించారు. విఘ్నేశ్ రాజా, ఆల్ఫ్రెడ్ ప్రకాష్ సంయుక్తంగా ఈ కథను రచించారు. థేనీ ఈశ్వర్ ఈ సినిమాకి కెమెరామెన్‌గా, శ్రీజిత్ సారంగ్ ఎడిటర్‌గా పని చేశారు.ఏప్రిల్ 30న ఈ చిత్రాన్ని తెలుగులో భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. త్వరలోనే ప్రమోషన్స్‌తో మేకర్స్ సందడి చేయనున్నారు.
నటీనటులు : ధనుష్, మమితా బైజు, సూరజ్ వెంజరమూడు తదితరులు
సాంకేతిక బృందం
బ్యానర్ : విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్ ఆర్ స్టార్ లాజిస్టిక్స్
రచన : విఘ్నేశ్ రాజా, ఆల్ఫ్రెడ్ ప్రకాష్



దర్శకుడు : విఘ్నేశ్ రాజా
సంగీతం : జీవీ ప్రకాష్
డీఓపీ : థేనీ ఈశ్వర్
ఎడిటర్ : శ్రీజిత్ సారంగ్
కార తెలుగు రిలీజ్ : విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.